# చితికిన బ్రతుకు

## కథానిక

రాఘేయ

రెండో ఆట వదలడానికి ఇంకా అర గంట పైగానే వుంది. నాలుగు మెతుకులు విదిలిస్తే చేరిన కాకుల గుంపులాగా అప్పటికే అక్కడికి చేరాయి రిక్షాలన్నీ. ఆ రోజు బేరాలు బాగా తగిలిన వారి ముఖాలలో సంతోషం తాండవమాడుతోంది. కొందరు నిలవకు తాళలేక టీలు అమ్మే పిల్లవాణ్ణి పిలిచి టీ త్రాగుతున్నారు. మరికొందరు రిక్షాలోనే కూర్చుని కునికిపాట్లు పడుతున్నారు. ఇదంతా తమ కోసం పట్టినట్టు సినిమాలలోని జనం ఉన్నట్టుండి బిగ్గరగా నవ్వుతూ, కేరింతలు, చప్పట్లూ దంచేస్తున్నారు.

రిక్షాను ఓ ప్రక్క ఆపి జేబిలోని బీడీ పీకను తీసి అంటించి నోట్లో పెట్టుకున్నాడు రాజయ్య. బీడీ పొగ రింగు రింగులుగా గాలిలో కలిసిపోతూవుంటే చూసి విషాదంగా నవ్వుకున్నాడొకసారి. ఈ రోజు మనసు స్థిమితంగా లేదు అదీగాక ఉదయం నుంచీ గిరాకీలు లేక పరిస్థితి అధ్వానంగా తయారైంది. మొలలో దోపుకున్న చిల్లర డబ్బులన్నీ లెక్కకట్టి చూసుకుంటే సరిగ్గా నాలుగు రూపాయలు మాత్రమే వుంది. తన యజమాని సుబ్బారావుకు బాడుగ మూడు రూపాయలు ఇవ్వాలి. నిన్నటి బాడుగ కూడా ఇంకా ఇవ్వనే లేదు. నిన్నగూడా బాడుగలు సరిగా దొరకలేదు. గూటికెళ్ళితే ఐదేళ్ళ కిట్టిగాడు అయ్యా నాకేం తెచ్చావు అంటూ జేబులన్నీ తడుముతాడు. రెండ్రోజులనుండీ చలిజ్వరంతో లేవలేక పడిపోయిన లచ్చి దీనమైన చూపులతో తనకోసం ఎదురుచూస్తూ వుంటుంది. దాని పక్కలో కూర్చుని కిట్టిగాడు ఏ వేళో పడిపోయి ఏడుపు ఉంకించుకొని వుంటాడు. పాపం లచ్చి విడ్చేందుకు కూడా శక్తిలేక శవం మాదిరి పడివుంటుంది. ఏం బతుకో ఏమో! దానికింత ఉడకేసి పెట్టేందుకు కూడా యోగం లేదు. ఈ సినిమా వదలగానే బాడుగలు చూసుకొని ఆపైన ఇంటికెళ్ళి ఇంత ఉడకేసి వారిద్దరికీ తినిపించాలి. ఇంకా మూడు రూపాయలైనా వస్తే కిట్టిగాడికి ఓ అర్ధరూపాయ జిలేబి తీసుకొని లచ్చికి డాక్టరుగారు చెప్పిన మందులు తీసుకెళ్ళాలి అనుకున్నాడు రాజయ్య. బీడీ పూర్తిగా కాలిపోయి వ్రేళ్ళకు చురుక్కున కాలింది! తన ఆలోచనల దారం పుటుక్కున తెగిపోయింది

ఇంతలోనే సినిమా బెల్ మ్రోగింది! తుండు గుడ్డ నెత్తికి చుట్టుకొని రిక్షాను జనం మధ్యలోకి తీసుకొని వెళ్ళాడు!

థియేటర్లో అంతవరకూ కిక్కిరిసిన జనసమూహం ఒక్కసారిగా బయట పడింది, పుట్టనుండి బయటపడిన చీమల గుంపులాగా.

రిక్షా కావాలా బాబూ...

వెనుకకు వస్తారా బాబూ... అంటూ జనాన్ని ప్రతిమాలుకొంటున్నాడు.

కొందరేమో తన గొడవ పట్టించుకోకుండా వేరే రిక్షాలలో వెళ్ళిపోతున్నారు. మరికొందరు రిక్షావాలాలు తన వైపు పరిహాసంగా చూస్తూ నవ్వుకుంటూ వెళ్ళిపోతున్నారు.

ఎంత ప్రతిమాలుకొన్నా ఎవరూ రాక పోయేసరికి రాజయ్యకు చిరాకు కల్గింది. చస్.. ఎదవ బతుకు.. ఒక్క నాయా

లుకు దయలేదు .. అనుకుంటూ నోట్లోని బీడీ ముక్కను తీసి కసిగా నేలకేసి కొట్టి కాలితో నలిపేశాడు. అంతటితో తన ఆవేశం తీరిందన్నట్లుగా ..

ఏయ్! రిక్షా అబ్బి! తీసుకు వస్తావా? .. అన్నాడు ఓ పెద్దమనిషి తన భారీకాయాన్ని మోయలేక అవస్థ పడుతూ.

రండి బాబయ్యా! రండి అంటూ రిక్షా నడిపించుకు వెళ్లాడు.

ఎంతివ్వాలి! ముందు చెప్పు!

డెబ్బయి పైసలివ్వండి బాబయ్యా! అన్నాడు రాజయ్య విషాదంలో మెరిసిన ఆనందంతో.

డెబ్బయి పైసలే... అన్నాడు, ఆ మహా కాయుడు కుంభకర్ణునిలా ఆవులిస్తూ.

చాలా దూరం బాబయ్యా! నా కష్టాన్ని చూసి ఇయ్యండి! అన్నాడు అర్థింపుగా.

అదేం లేదు, యాభై పైసలిస్తాను అంటూ మరో రిక్షావాణ్ణి అడిగాడు.

అదే తడవుగా మరొక రిక్షా వచ్చి ముందు నిలిచింది.

రాజయ్య గుండెల్లో రాయిపడింది!

ఏరా టౌనుకు పోవాలి! ఎంత ఇవ్వాలో త్వరగా తేల్చు..

యాభై పైసలే – రండి బాబూ! అన్నాడు సీటును చూపిస్తూ.

మారుమాట్లాడకుండా వాని రిక్షా ఎక్కి సీటు మొత్తం ఆక్రమించుకొన్నాడు ఆ మహాకాయుడు.

రాజయ్యకు కన్నీరు పొరకప్పింది. తనకు వానిపై కోపం రాలేదు. వాడిదీ తనలాంటి బ్రతుకే అనుకున్నాడు. హు .. ఎంత చేసినా టీ నీళ్లకు కూడా గతిలేని ఎదవ బ్రతుకు నాది! ఏది ఎట్లున్నా తగలబడనీ.. ఇహనైనా తొందరగా ఇంటికెళ్ళిపోయి లచ్చికి, కిట్టిగాడికి ఇంత ఉడకేసి తినిపించాలి. పస్తులతో వారిని చూడకూడదు – అనుకుంటూ ఖాళీ రిక్షాను తోసుకుంటూ ఇంటిముఖం పట్టాడు రాజయ్య!

ఇంట్లోకి అడుగుపెట్టిన రాజయ్యను అయ్యా! అంటూ భయంతో కంపిస్తూ తండ్రిని కరుచుకుపోయాడు కిట్టిగాడు!

ఏరా కిట్టా! ఎందుకేడుస్తున్నావ్! అంటూ వాణ్ణి గుండెలకు హత్తుకున్నాడు రాజయ్య. అయ్యా .. మరి .. అమ్మ .. అమ్మ .. అంటూ చెప్పలేకపోతూ తనను వేలు పట్టుకొని మంచం దగ్గిరికి తీసుకుపోయాడు.

చూస్తే కళ్లు తెరవకుండా బల్లిలా మంచానికి అంటుకొని పోయింది లచ్చి. విడవకుండా వస్తున్న జ్వరంతో మరింత చిక్కి శల్యమైంది. ఆ స్థితిలో లచ్చిని చూస్తున్న రాజయ్యకు కన్నీరాగలేదు!

తన కన్నీరు చూసి మరింత బెంబేలుపడి రాగం అందుకున్నాడు కిట్టిగాడు.

లచ్చీ! నా లచ్చి.. అంటూ పాలిపోయిన బుగ్గలను మృదువుగా స్పృశిస్తూ వచ్చే కన్నీటిని ఆపుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు రాజయ్య!

తన వెచ్చని కన్నీటి చుక్కలు చెక్కిళ్లపై పడగానే నీరసంగా కళ్లెత్తి చూసింది లచ్చి. లచ్చి.. ఎట్టాగైపోయావే.. అంతకన్న మరెక్కువ మాట్లాడలేక ఆతంగా వళ్లంతా తడిమి చూస్తున్నాడు.

మా.. వా... నూతిలోనుంచి వచ్చినట్లున్నాయి ఆ మాటలు. ఆ కళ్లలోని ఆవేదన, ఆరాధన ప్రస్ఫుటంగా వ్యక్తమౌతోంది తనకు! అంతగా చిక్కిపోయినా కాంతితో వెలుగుతున్న

ఆ కళ్లు మాత్రం ఎప్పటిలా చురుగ్గానే వున్నాయి.

ఇయాల శానా ఆలస్యం అయిపోయింది లచ్చి! ఉండు తొందరగా గంజి కాసి తెస్తా అంటూ లేవబోయాడు రాజయ్య ప్రక్కలోనుంచి. ఇంకొంచెం సేపు కూర్చో! అన్నట్లుగా చెయ్యి పట్టుకొంది లచ్చి!

ఇదంతా చూస్తున్న కిట్టిగాడికి ఏమీ తోచక బిక్క మొగంతో నిలుచున్నాడు, వాడు నీరసంగా నిలబడలేకున్నాడు!

మావ! నీ మొగం అట్టా లాక్కుపోయిందేం! పొద్దున ఏమీ తినకుండా గంజి తాగి ఎల్లినావే. మళ్లా టీ నీళ్లు కూడా తాగలేదా సెప్పు మావా! అంత నీరసంలోను తనను ప్రేమగా ప్రశ్నిస్తూంటే చలించి పోయాడు రాజయ్య!

నా కేమయింది! నేను బాగానే వున్నానే! ఈ పూటైనా నీకు మందులు తేవాలనుకున్నాను అదేమో గాని బాడుగలే రాలేదు. అంతో ఇంతో వచ్చింది సుబ్బారావు గారికి బాడుగ ఇవ్వాలి! కట్టుకున్న దానికి కాని మందు నీళ్లు పొయ్యలేని మొగసట్టి పోన్ని నేను లచ్చి! అంటూ తన రెండు చేతులతో ముఖాన్ని కప్పుకొని బోరున ఏడ్చాడు రాజయ్య!

అట్టాగనకు మావా! పొద్దు నుంచీ రాతిరివాగా ఎండకు గాలికి కష్టపడే నీకు గంజి నీళ్లు కాసి ఇవ్వటానికి కూడా నాకు ఓపిక లేదు మావా! ఈ పాడు జ్వరం తగ్గకుండా రోజు రోజుకూ నన్ను పీక్కు తింటూ వున్నాది . . . అంటూ ఆవేదనగా రాజయ్య ముఖంలోకి చూసింది లచ్చి!

లేదు 'లచ్చి! ఇయాల బాడుగలు వచ్చి వుంటే నీకు మందులు కొని తెచ్చేవాణ్ణి అంటూ తన లచ్చి గుండెలపై తల వాల్చి రోదించాడు రాజయ్య!

ఇది నా అదృష్టం మావా! ఇట్టాగే నీ ఒళ్లోనే నా పానం పోతే నా కంత కంటే ఏం కావాల! అంటూ రాజయ్య కళ్ల నీళ్లు తుడిచింది.

లచ్చి! అట్టాగనకే! నేను భరించలేనే. భయంతో వణికిపోతూ చేత్తో నోరు మూస్తూ, నిన్ను బతికించుకుంటానే నువ్వు లేకుంటా నేను బ్రతకలేనె పిచ్చివాన ...

ఊరుకో మావ! నువ్విట్టా బాధ పడితేనే చూళ్లేను! దాని మావా నా కొక్కడై బాధ పడన కిట్టిగా కున్నా

## దండోరా . . . ఏ. సూర్యప్రకాశ్

ఇందు మూలముగా
సమస్త కవులకునూ
తెలియ జేయడ
మేమనగా —
మొన్న గురించి
నిన్న కవిత్వం వ్రాసి

నేడు గోళ్ళు గిల్లుకుంటూ
కాటికి కాళ్ళు చాపి
కూర్చున్న
మహో మహా మహాకవులు
తమ తమ తమ
కవితా వ్యాసంగతో

కదలిరండీ కదలిరండి
రండు కాని రాజభరణం
అసాంత కపిపీఠం
ఇంకా ఖాళీగానే వున్నవి
త్వరపడండోహో !
(రచనా కాలం : 19-6-'74)

యం సేత్తానో యేమొ నాకు భయంగా వుంది..

లేదే.. నువ్వు బతికి తీరాల అన్నాడు రాజయ్య మందలింపుగా వారిస్తూ.

అన్నట్టు సెప్పటం మర్చి పోయి నాను. కిట్టిగానికి కూడా పొద్దు సు-చీ ఒకటే జరం. వాడు కూడు ముట్టుకో లేదు మావా అంది ప్రక్కనున్న కిట్టి గాని కళ్లతో చూపిస్తూ..

నాయనా! కిట్టా! అంటూ ఆత్రంగా తూలుతూ నిలుచున్న కిట్టిగాణ్ణి పోయి పట్టుకున్నాడు: వళ్లు సలసలా కాగి పోతున్నది ఏమీ చెయ్యలేక నిస్సహా యంగా అటు పెళ్ళాంవైపు ఇటు కొడుకు వైపు నీళ్లు నిండిన కళ్లతో చూస్తూ నిలుచున్నాడు!

అప్పటికే పొద్దు చాలా మించి పోయింది.

ఎక్కడో దూరాన తొలి కోడి కూత విన్పించింది! నక్కల అరుపులు కీచు రాళ్ల పలుకులతో ప్రకృతి వికృతంగా నవ్వుతున్నట్లనిపించింది రాజయ్యకు.

ఎక్కడున్నాడు దేవుడు! ఉంటే నా బతుకిట్టా బండ పాలు సేత్తాడా? నిద్రలేని కళ్లు ఎర్రగా అగ్ని గోళాలుగా వున్నాయి. బయటికి వచ్చి రిక్షాను తుడిచి సిద్ధంగా వుంచుకున్నాడు!

తెల్లవారింది మసక మసకగా..

ఇయాలైనా లచ్చికి కిట్టిగాడికి మందు తేవాల! సుబ్బారావుకు ఈ రోజు బాడుగ లేదని సెప్పాల! పొయ్యి మీద మరిగి పోతున్న గంజితోపాటు తన ఆలోచన్లు కూడా మరిగి పోతున్నాయి. తనింత తాగి వారిద్దరికీ ఇంత తాగించి తన రిక్షా తీసుకొని బయలుదేరాడు టౌనుకు రాజయ్య!

ఆ రోజు పర్వాలేదు రాజయ్యకు, బేరాలు బాగానే తగిలాయి. కానీ ఎంత బేరాలు అయితే మాత్రం తన భార్యను బ్రతికించు కోగలడా, కొడుకుకు మందు ఇప్పించుకోగలడా?

కానీ రాజయ్యకు లచ్చి కిట్టిగాడూ ఇద్దరూ రెండు కళ్లు! ఎవరు బాధ పడినా సహించ లేడు. వారు తనతో వుంటే చాలు తన చెమటకు బదులు రక్తమైనా ధారపోసి వారి కోసం జీవిస్తాడు ఆ రోజు మధ్యాహ్నానికే ఏడు రూపాయలొచ్చాయి. ఆ డబ్బుతో కొన్ని మందులు, బత్తాయి పండ్లు తీసికొని ఇంటి దారి మళ్లించాడు రిక్షాను రాజయ్య.

భయం భయంగా తన గుడిసె లోనికి అడుగు పెట్టాడు. కదలిక లేకుండా మంచాని కంటుకొని పోయి నీరసంగా మూలుగుతున్న లచ్చిని, వణుకుతూ క్రిందనే పడిపోయిన కిట్టిగాణ్ణి చూసి మరింత కృంగి పోయాడు.

ఆ క్షణంలో కర్తవ్యం స్ఫురణకు రాక అచేతనుడై నిలబడ్డాడు రాజయ్య. లచ్చి! ఇటు సూడవే! నీకు కిట్టిగానికి మందులు తెచ్చానే! తీసుకోరూ?.. ఒరే కిట్టూ నీ కోసం బత్తాయిలు పట్టు కొచ్చానురా బాబూ, నా వైపు సూడరా అంటూ వారిద్దరి మీదపడి రోదించాడు!

నీరసంగా వారిద్దరి మూలుగులే వినిపిస్తున్నాయి గాని మాటలు రాలేదు.

పరిస్థితి విషమించిందని తెలుసు కున్నాడు!

వెంటనే మెరుపు లాంటి ఆలో చనతో.. ఆశా నిరాశలను గురించి ఆలోచించే వ్యవధి లేక రిక్షా తీసుకుని డాక్టరు గారి దగ్గరకు పోనిచ్చాడు.

గవర్నమెంటు డాక్టరుగారిల్లు సుల

భంగానే గుర్తించాడు.

విలాసంగా కుర్చీలో కూర్చొని సిగరెట్ పొగను గాలి లోనికి వదిలేస్తూ, పైన తిరిగే సీలింగ్ ఫ్యాను వంక చూస్తూ ఆలోచిస్తున్నాడు డాక్టరు!

డాక్టరుగారూ!.. అన్నాడు రాజయ్య ఆత్రంగా

ఎస్.. కమిన్.. అన్నాడు తన సహజ ధోరణిలో డాక్టర్.

భయంతో వణుకుతున్న గుండెల్ని అదుపులో వుంచుకొని లోనికి అడుగు పెట్టాడు రాజయ్య.

నా పెళ్ళాం.. కొడుకు సావు బతుకుల్లో వున్నారు దొరా! తమరే వచ్చి రచ్చించాలి అంటూ కాళ్ల మీద పడ్డాడు.

అప్పటికి గాని ఈ లోకం లోనికి రాలేదు డాక్టరు గారు..

నాలుగు రోజుల నుండీ కళ్ళు తెరవ లేదు బాబయ్యా, మీరే దయ సూపాల..

ఆగవయ్యా! ఇలాంటి కేసులన్నీ చూడటానికి నాకు టైం లేదు అన్నాడు డాక్టరు.

అట్లా గనకంటే సార్! తమరే దేవుళ్ళు.. మీరే కాపాడకపోతే మాలాంటోళ్ళు బతక లేరు సార్.. మీ రునం తీర్చుకుంటానయ్యా! మీ నౌకరుగా మీకు సేవ సేసైనా తీర్చుకుంటానయ్యా! నా మాట నమ్మండి! నా కన్యాయం సెయ్యకండి బాబయ్యా! అంటూ చేతులు జోడించి రోదించాడు.

అరె.. నీక్కాదూ చెప్పేది.. ఇలా రిక్షా వెధవల గుడిసెలకూ జట్కా రాయుళ్ళ ఇళ్లకూ రావడానికి కాదు నేనుండేది. కాదు కూడదను కుంటే ఓసారి వాళ్లను ఇక్కడకు తీసుకురా చూద్దాం... ఎటో చూస్తూ నింపాదిగా అన్నాడు డాక్టరు!

ఆళ్ళు ఒళ్లు తెలివి లేకుండా పడిపోయినారయ్యా! ఈడకు తీసుకు రావడానికి నాకు సేతులు ఆట్టం లేదు. బాబయ్యా! మీ రునం వుంచుకోను బాబయ్యా!

ఆళ్లను బతికించి నారంటే చచ్చి మీ కడుపున పుడతానయ్యా అంటూ కాళ్ల మీద పడి బావురు మన్నాడు రాజయ్య.

ఛీ. ఛీ.. నీక్కాదూ చెప్పేది.. వెడతావా, లేదా అంటూ చీదరించుకుని విసురుగా కాళ్ళు లాక్కున్నాడు డాక్టర్..

ఆ విసురుకు శక్తిహీనుడైన రాజయ్య తూలి పడ్డాడు ప్రక్కన.

వెంటనే ఎక్కడ లేనంత కోపం వచ్చింది రాజయ్యకు.. అవతల ప్రాణాలతో కొట్టుకు లాడుతున్న జీవులకు వీడు చేసే సేవ ఇదా? ఎక్కడ లేని ఉక్రోషం ముంచుకురాగా అక్కడే ప్రక్కనున్న ఇనుప కర్ర తీసుకొని వెనుతిరిగిపోతున్న డాక్టరు తలపై ఒక్కటి వేశాడు..

అంతే.. రక్తం చిమ్ముతూ నేల కొరిగిన డాక్టర్‌ను చూసి మ్రాన్పడి పోయాడు రాజయ్య.. వెంటనే రిక్షా ఎక్కి శక్తినంతా కూడ దీసుకొని అతి వేగంగా తొక్కుతున్నాడు ... అంతు లేని ఆలోచనలు బుర్రలో రొద చేస్తున్నాయి.. తనను ఎవరో వెనక తరుముకొస్తున్నట్లుగా ఒకటే భయం.. రిక్షా ఇష్టం వచ్చినట్లుగా తొక్క సాగాడు. ఎవరి మాటలు... ఎవరి చూపులూ తను పట్టించుకోలేదు. క్రాసింగ్ వద్ద పోలీసు కేక కూడ

గాలిలో కలిసి పోయింది. మరుక్షణమే రిక్షా స్కూటరుకు గుద్దుకుంది!

అదృష్టవశాత్తు రాజయ్య కొద్దిగా దెబ్బలతో ప్రమాదం తప్పించుకోగలిగాడు. పోలీసు వారి నుండి తప్పించుకోవడానికై వెంటనే లేచి పరుగు లంకించుకున్నాడు.

ఒళ్ళంతా రక్తంతో ఇంట్లోకి అడుగు పెట్టిన రాజయ్యకు ఇల్లంతా నిశ్శబ్దంగా నిదురపోతున్నట్లనిపించింది!

ఆత్రంగా లచ్చి మంచం వైపు పరుగెత్తాడు!

ఆ ప్రాణాలు ఎప్పుడో గాలిలో కలిసి పోయిన చలనం లేని శవాన్ని కుదుపుతూ. లచీ.. ఎళ్ళిపోయావా! నన్నొంటిగాణ్ణి చేసి ఎళ్ళిపోయావా! లచ్చీ.. నేనెట్టా బతకమంటావే!

పక్కలోనే పడుకొని శాశ్వతంగా నిద్ర పోతున్న కిష్టని తడిమి చూసి త్రుళ్ళి పడ్డాడు. బాబా.. కిష్టా.. నువ్వూ ఎళ్ళి పోయావా నాయనా!

నేనెవరి కోసం బతకాలిరా తండ్రీ. పిచ్చిగా అరుస్తూ జుట్టు పీక్కుంటూ బయటకు నడవబోయిన రాజయ్యకు, ఎదురుగా పిస్టల్‌తో సబ్ ఇన్స్పెక్టర్..

విస్తుపోవడం మాని విషాదంగా నవ్వుకున్నాడు తనలో రాజయ్య. డాక్టరును హత్య చేసి, ట్రాఫిక్ రూల్స్ కూడా లెక్క చెయ్యక మరొక స్కూటరు వ్యక్తిని యాక్సిడెంట్ చేసి చంపిన కారణంగా చేతికి సంకెళ్ళు పడ్డాయి.

అక్కడ ఇద్దరిని చంపినాను, ఇక్కడ నా వాళ్ళిద్దరినీ చంపుకున్నాను. ఇప్పుడు నేను మొత్తం నలుగురిని చంపేసినాను సార్, మీరు నాకు సిన్న సిన్న సిచ్చలేసి ఒదిలేస్తే నేనొప్పుకోను. ఉరిశిచ్చ ఏయండి... నవ్వుతూ రోదిస్తూంటే రాజయ్యను వ్యానులోకి తోశారు పోలీసులు.

మెల్లగా తారు రోడ్డుపై సాగిపోతున్నది రాజయ్య కూర్చున్న పోలీసు [illegible]

## ఢిల్లీ

ఢిల్లీలో, ఉన్న
'గల్లీ'లో పుట్టూ
తానే రాజ్యాధినేత
ననుకున్నాడట
వెనుకటి కొక
సిల్లీ ఫెలో

## ఎన్నికలు

ఏ విత్తుకు ఆ చెట్టు
అన్నది
కాలం చెల్లిపోయిన
కడు పాత సామెత :
అందుకు ప్రత్యక్ష
నిదర్శనం
ఎన్నికల మాగాణిలో
నమ్మకం చల్లితే,
దగా మొలుస్తున్నది

## జాతీయత

జాతీయ ప్రభుత్వానికి
దణ్ణం పెట్టు
నమో [illegible] మాత్రం
అవకాశ[illegible]
వేదిక రోజుకో [illegible]
పస్తయినా వుండి
జాతీయతను
ఇతోధికంగా పెంచు,
దాన్ని ఉదరం నిండా
పట్టించు.

స్రవంతి